విశాలాంధ్ర



# విశాలాంధ్ర కృష్ణా జిల్లా

## మహాత్మాగాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం

**విశాలాంధ్ర-మచిలీపట్నం:** అహింసా మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర సముపార్జన చేసిన జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటరమణ మాట్లాడుతూ, సత్యం, అహింస అనే ఆయుధాలతో మహాత్మాగాంధీ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని, దేశానికీ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని కృషి చేశారన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా వారి బాటలో నడవడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. గాంధీజీ బోధనలు నేటితరం వారికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు, సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు ఉపయోగపడతాయన్నారు. గాంధీ మహాత్ముడు గ్రామ సీమలు అభివృద్ధికి పట్టుగొమ్మలని, గ్రామ స్వరాజ్యం ద్వారా దేశాభివృద్ధి సాధ్యమని నమ్మేరన్నారు. గాంధీజీ అందించిన స్ఫూర్తితోనే నేడు స్వచ్ఛ భారత్ దేశంలో దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్డీవో సి. శివ నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి రాధిక, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** మచిలీపట్నంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేసి గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆందోళన మా సర్పంచుల కోసం కాదని మాకు ఓటేసి గెలిపించిన ప్రజల కోసమని గత మూడు సంవత్సరాలుగా గ్రామాల్లో అభివృద్ధి జరగటంలేదని మౌలిక వసతులైన తాగునీరు, వీధి దీపాలు, డ్రైన్లు లేక ప్రజలు విసిగి చెందారని ఓట్లు వేసిన ప్రజలకు సమాధానం చెప్పలేక ఉన్నావని మమ్మల్ని గ్రామాల్లో ప్రజలు తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా న్యాయబద్ధంగా మా గ్రామ అభివృద్ధికి ఇవ్వాల్సిన వాటాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గల్లా తిమోతి పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర-బంటుమిల్లి :-** జర్నలిష్టుల సమస్యల పరిష్కార దిశగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మనస్సును మళ్లించండి మహాత్మా అంటూ ఏపీయూడబ్ల్యూజె బంటుమిల్లి శాఖ పాత్రికేయులు సోమవారం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. జర్నలిష్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజె ఇచ్చిన పిలుపుమేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా సోమవారం యూనియన్ బంటుమిల్లి శాఖ పాత్రికేయులు ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు నందిగామ శివశంకరవరప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీబొమ్మ సెంటర్లోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదు మాట్లడుతూ గత నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదు. అడ్డగోలు నిబంధనల కారణంగా అక్రెడిటేషన్ జారీ అరకొరగా ఇచ్చారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన జర్నలిష్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజె బంటుమిల్లిశాఖ పాత్రికేయులు మాగంటి కనక చింతయ్య, పులి మల్లికార్జునరావు, బొమ్మనబోయిన రమేష్, దాసరి జాజిబాబు, యోనుమల కొండ, కొప్పినేడు కృష్ణ, కొప్పినేడు నారాయణ, గుద్దటి శ్రీనివాసరావు, ముత్యాల రవి, పట్టపు రమేష్, దూసనపూడి రాంప్రసాద్, తోకల విరబాబు (నాని) తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే కైలే

**విశాలాంధ్ర-పెదపారుపూడి :** వెంట్రప్రగడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బ్రోచర్లను సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందించడంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన వరవడిని సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర-గన్నవరం :** జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ యుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రాజశేఖర్ రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఐజేయు పిలుపు మేరకు గన్నవరం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సేవ్ జర్నలిస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి మార్కెట్ దగ్గర గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చాక విలేఖరులపై దాడులు జరుగుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కలపాల కరుణాకర్, ఉప అధ్యక్షులు చాంగంటిపాటి వెంకటేశ్వరరావు, గౌరీశంకర్, మక్బూల్, రేమల్లి రాజేష్, గోవాడా సునీల్, వినోద్, లంక కొటేశ్వరవు, ప్రస్సన్న, పి నరేష్, చక్రవర్తి, చందన కృష్ణ, జి ప్రసాద్, కె అజయ్, కోలా నాగభూషణం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** గృహ నిర్మాణం నిమిత్తం శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్‌కిషోర్‌నాయుడు సాయం చేశారు. మోదుమూడి గ్రామంలో మేరుగు సీతామహాలక్ష్మీ గృహం ఇటీవల అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతి కాగా, నూతన గృహ నిర్మాణం చేసుకునేందుకు సీతామహాలక్ష్మీ శ్రీకారం చుట్టగా తోట శ్యామ్ కిషోర్ నాయుడు సోమవారం తన సాయంగా రూ.5 వేలు సీతామహాలక్ష్మీకి అందచేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు సురేష్, మేరుగు ప్రసాద్, పాస్టర్ విలియం కేరీ, ఇజ్రాయిల్ తో పాటు సీతామహాలక్ష్మీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చురీ ఫ్రీజర్ బాక్స్ అందజేత

**విశాలాంధ్ర-కూచిపూడి :** మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా మొవ్వ మండలంలోని కూచిపూడి మానవతా స్వచ్ఛంద సేవాసంస్థకు మచిలీపట్నం పార్లమెంట్, ఉయ్యూరు శాసనసభ మాజీ సభ్యులు దివంగత కె.పి. రెడ్డియ్య(కారకంపాడు) జ్ఞాపకార్థం ఆయన కుమారులు పెనమలూరు ఎమ్మెల్యే కేపీ. సారధి, డాక్టర్ కె. వి .వి.సుబ్బారావు, కె కృష్ణ కాంత్ యాదవ్ రూ.95 వేలు విలవగల మార్చురీ ఫ్రీజర్ బాక్స్ అందజేశారు. దీనిని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పాలకమండలి సోమవారం ప్రారంభించారు. అంతకుముందుగా ఈ సంస్థ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు దుప్పట్లు, భోజనం పొట్లాలనుపంపిణీ చేశారు. పెదపూడి లోని శాంతి కాంప్లెక్స్ లో జరిగిన కార్యక్రమంలో తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడుపిట్టు శ్రీనివాసరావు, కార్యదర్శి పాగోలు రమేష్ బాబు, సభ్యులు నాట్య చార్యులు కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, డాక్టర్.పి.అశోక్ కుమార్, పసుమర్తి ఫణి, కంచర్ల మంత్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**విశాలాంధ్ర-గుడివాడ :** మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ సెంటర్‌లో గల గాంధీ మండపం నందు ఉన్న మహాత్మా గాంధీ, మరియు మాజీ ప్రధానమంత్రి భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు. అనంతరం మాజీ అధ్యక్షులు కారుమూరి సాయి దిలీప్ కుమార్ సహకారంతో ఐదుగురు నిరుపేద మహిళలకు పింఛన్ నిమిత్తం నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో శేగు బబిత, రీజియన్ ఇంచార్జ్ గాదె మోహన్ బాబు, జోన్ చైర్ పర్సన్ బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ, చార్టెడ్ ప్రెసిడెంట్ మాటూరి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు. తాతా రజిని కుమారిని సత్కరించారు.

## తెల్లప్రోలులో స్వచ్ఛిత హి సేవా

**విశాలాంధ్ర-ఉంగుటూరు :** తేలప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ తారీక్ ఏక్ దిన్ ఏక్ సాత్" కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఏలూరు కాలువ గట్టు, మెయిన్ రోడ్డు చెంచయ్య చెరువు ఏరియాలలోని పరిసరాలు శుభ్రం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాం దిబోరా ఉప సర్పంచ్ వింత ఆదినారాయణ రెడ్డి, నాల్గవ వార్డు సభ్యులు వింత శ్రీనివాసరెడ్డి,పి ఎ సి యస్ అధ్యక్షులు తియ్యగూర రామి రెడ్డి, జెడ్ పి హెచ్ యస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ శేషగిరిరావు, ఈ ఓ పి అర్ డి భాషా, పంచాయతీ కార్యదర్శి కే కృపాకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మునికి పవన్ నివాళి

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** జాతిపిత మహాత్మాగాంధీ, భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. పవన్ కళ్యాణ్‌తో పాటు పార్టీ శ్రేణులు అందరూ మౌనం వహించారు. పవన్ కళ్యాణ్ కాసేపు పుస్తక పఠనం చేశారు. వరాహియాత్రలో భాగంగా జనసేనని ఆదివారం రాత్రి జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ నివాసానికి ఆయన చేరుకున్నారు. మచిలీపట్నంలో వారాహి యాత్ర సందర్భంగా జనసేన పార్టీ నాయకుల, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీస్థాయిలో బ్యానర్లు ఏర్పాటు చేశారు. వారాహియాత్రలో భాగంగా సోమవారం స్థానిక సువర్ణ కళ్యాణ మండపంలో ఏర్పాటు కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ విచ్చేస్తున్న సందర్భంగా కృష్ణాజిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు చేరుకుని పెద్దఎత్తున నినాదాలతో తీన్మార్ డప్పుల మధ్య పవన్ కళ్యాణ్ వెంట నడిచారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ బురదలో నుంచి కమలం వికసించినట్లు కలుషితమైన రాజకీయాల నుంచి జనసేన కమలం వికసిస్తుందని జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ పై నాకు వ్యక్తిగతంగా ఏ విధమైన ద్వేష భావర్జాలాలు లేవని, ఆయన చేసిన పరిపాలన, ఆలోచన పాలన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నా అని తప్ప మరేం లేదని ఆయన అన్నారు. సినిమా హాల్లో జాతీయగీతం ఆలపిస్తే అందరూ లేచి నిలబడాలని పవన్ తెలిపారు.

రానున్న ఎన్నికల్లో మన పార్టీ వచ్చిన తర్వాత ఈ మచిలీపట్నంలోనే గాంధీ జయంతి ఘనంగా నిర్వహిద్దామని ఆయన కార్యకర్తలకు వెల్లడించారు. గాంధీజీకి అంబేద్కర్ కు విభేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ అంబేద్కర్ మేధస్సు గుర్తించి గాంధీజీ ఆయనకు గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మనోహర్, బండ్రెడ్డి రామకృష్ణ, బండి రామకృష్ణ, లంకి శెట్టి బాలాజీ, గద్దం రాజు, జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాండవులదే విజయం : సింహాద్రి

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** కౌరవ, పాండవుల యుద్ధంలో పాండవులదే విజయం అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు స్పష్టం చేశారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి ఒక స్టార్ ఇమేజ్ కలిగిన వ్యక్తి అని అటువంటి వ్యక్తి సభ పెడితే కనీసం జనం రానీ పరిస్థితి అవనిగడ్డ నియోజకవర్గంలో ఏర్పడిందని ఏదైనా ఒక సభా వేదికపైన పవన్ కళ్యాణ్ ప్రస్తావన తీసుకువస్తే ఆ స్టేజ్ అంతా గందరగోళంగా అయిపోయేంత క్రేజ్ ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అటువంటి వ్యక్తి అవనిగడ్డ నియోజకవర్గంలో వారాహి సభ నిర్వహిస్తే జనం ఎందుకు రాలేదనే విషయాన్ని పవన్ కళ్యాణ్ ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. టిడిపితో పొత్తు కారణంగా పవన్ కళ్యాణ్ అవనిగడ్డ సభకు జనం రాలేదని సుమారు 70 వేల మంది కాపు సామాజిక వర్గం, ఇతర కులాలు ఉన్న ఈ నియోజకవర్గంలో వారాహి సభకు జనం ఎందుకు రాలేదనే కారణం తెలుసుకుని పవన్ కళ్యాణ్ తన నిర్ణయాన్ని పునఃపరిశీలన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీ, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ జయంతి

**విశాలాంధ్ర-కూచిపూడి :** మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు సోమవారం మొవ్వ మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అయ్యంకి, పెదపసగల్లు, మొవ్వపాలెం, కోసూరు, కాజ, పెదముత్తేవి, చినముత్తేవి, నిడుమోలులలో గల ఆయన విగ్రహాలకుపూలదండలు వేసి నివాళులర్పించారు. మొవ్వ జేజే నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి కళ్ళేపల్లి సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళి

**విశాలాంధ్ర-పెడన:** జాతి పిత మహాత్మా గాంధీజీ 154 వ జయంతి వేడుకలు పెడన మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కటకం నాగ కుమారి ప్రసాద్ పాల్గొని మహాత్మునికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా,4వ వార్డు కౌన్సిలర్ రాహేతునిస్సా,6 వ వార్డు కౌన్సిలర్ బాబులాల్, 15 వ వార్డు కౌన్సిలర్ అప్పరజు ,20వ వార్డు కౌన్సిలర్ కరుణకుమారి, 21వ వార్డు కౌన్సిలర్ పిచ్చిక సతీష్ బాబు, 23వ వార్డు ఇంచార్జ్ ఉమ్మిటి శ్రీను, మరియు వైయస్సార్సీపి పెడన టౌన్ ప్రెసిడెంట్ బండారు మల్లికార్జునరావు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి

**విశాలాంధ్ర-పెదపారుపూడి :** భారత జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మా గాంధీ), భారతదేశ మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంత్ లను పురస్కరించుకొని స్థానిక పెదపారుపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వై రామకృష్ణ ఆధ్వర్యంలో, ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ వి నాగభూషణం ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి సోమవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఈఓపిఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ), ఏవో ఎం.వి.రమణారావు, సీనియర్ అసిస్టెంట్ బేగం, పాల్గొన్నారు.

## బాపూ....నీ బాట అనుసరణీయం

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** గాంధీజీ ఆలోచన విధానం ఆయన నమ్మిన సిద్ధాంతాలను మన మందరం ఆచరించాలని మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మాటూరి సాయి బాబు అన్నారు. సోమవారం మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా వీరంకిలాకు లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ అధికారి ప్రతినిధి యండూరి పిచ్చేశ్వర రావు బి.నాగేంద్ర కుమార్ నంబూరి వీర పూర్ణచంద్రరావు ఎల్.శ్రీనివాసరావు, జి. మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## అహింసా మార్గమమే గాంధీజీ ఆశయం

అహింసా మార్గం తోనే మహాత్మా గాంధీజీ స్వాతంత్ర్య సాధించారని మనం ఆయన నమ్మిన సిద్ధాంతాలను ఆచరించాలని ముళ్ళపూడి సర్పంచ్ పక్కాల అంజిబాబు అన్నారు. సోమవారం ముళ్ళపూడి లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా హనుమంతపురం సచివాలయంలో వైఎస్ యంపిపి కొడమంచిలి మహేష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## గాంధీ మార్గమే శరణ్యం

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** గాంధీ మార్గమే శరణ్యం అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. జాతిపిత మహత్మగాంధీ 155 వ జయంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో సోమవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కూడా నివాళ్ళు అర్పించి మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ సమీపంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారా యణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సత్యాగ్రహ దీక్షలు

**విశాలాంధ్ర అవనిగడ్డ :** గాంధీజీ జయంతిని పురస్కరించుకుని మండలి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎం.పి కొనకళ్ళ నారాయణరావు 20వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా దీక్షలను ఆయన ప్రారంభించారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షలలో భాగంగా చంద్రబాబుకు మద్దతుగా సోమవారం సత్యాగ్రహ దీక్షలో మండలి బుద్ధప్రసాద్ ఆయన సతీమణి విజయలక్ష్మి, మండలి తనయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్‌లు నిరాహార దీక్ష చేశారు. శిబిరాన్ని కొనకళ్ళ ప్రారంభించి మాట్లాడుతున్న రాష్ట్రంలో జగన్ సాగిస్తున్న ఆరాచక పాలన, అక్రమ అరెస్టులు గమనించిన ప్రజలు విసుగుచెంది వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి నియోజకవర్గంలో ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపికి ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ఓడించేందుకు సిద్ధం అయ్యారని భారతదేశ చరిత్రలోనే ఒక్క సీటు కూడా గెలవలేక జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించబోతున్నారని కొనకళ్ళ అన్నారు.

### గుడివాడలో టీడీపీ సత్యమేవ జయతే దీక్ష

**విశాలాంధ్ర-గుడివాడ :** చంద్రబాబుకు అరెస్టుకు వ్యతిరేకంగా స్థానిక టిడిపి కార్యాలయం వద్ద పార్టీ ఇన్చార్జి రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణుల సత్యమేవ జయతే ఒక రోజు దీక్ష చేపట్టారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి రావి నివాళులర్పించగా, పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల సుధాకర్ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నారా బ్రాహ్మణి పిలుపు మేరకు మోత మోగిద్దాం విజయవంతమైందని, ప్రతి ఇంట్లోను అన్ని వర్గాల వారు బాబుకు మద్దతుగా శబ్దాలు చేశారని, ఇప్పటికైనా జగన్‌రెడ్డి తన విధానాలు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షా శిబిరంలో మండల అధ్యక్షులు వాసే మురళీ, కొసరాజు బాపయ్య చౌదరి, దానేటి సన్యాసిరావు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో...

గాంధీ జయంతి సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబు చేపట్టిన ఒకరోజు సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా టీడీపీ నేత వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు దీక్ష చేపట్టారు. సోమవారం స్థానిక బైపాస్ రోడ్‌లోని వెనిగండ్ల ఫౌండేషన్ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు పిన్నమనేని బాబ్జి నిరాహార దీక్షను ప్రారంభించారు. తొలుత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ మహాత్ముడి మార్గం లోనే నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

### మహాత్ముని శాంతి మార్గమే టీడీపీ మార్గం : కాగిత

**విశాలాంధ్ర-బంటుమిల్లి :-** మండలంలోని బంటుమిల్లి తెలుగుదేశంపార్టీ ఆఫీసులో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సత్యమేవ జయతే అనే నినాదంతో, గాంధీ పుట్టినరోజు సందర్భంగా సత్యం నిలబడాలని న్యాయం గెలవాలని కోరుకుంటూ పెడన నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ గారికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, పెడన జడ్పిటిసి వెంకట నగేష్, కూనసాని చిన్న తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐ నేతల సంఘీభావం

**విశాలాంధ్ర-గన్నవరం :** చంద్రబాబు అరెస్ట్ తెలుగుదేశం ప్రభంజనం ఆపలేరని గన్నవారం టీడీపీ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం టిడిపి పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం రిలే నిరాహార దీక్ష 20 వ రోజు గన్నవరం నియోజకవర్గ తెలుగుయువత పాల్గొన్నారు. ఈ దీక్షలో సీపీఐ నేతలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు, మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరవు, పట్టణ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరవు, ఉంగుటూరు పార్టీ అధ్యక్షులు అరుమల్ల వెంకట కృష్ణ రెడ్డి, బాపులపాడు దాయాల విజయ వాడ రూరల్ అధ్యక్షులు గూడవల్లి నరసయ్య, యూత్ అధ్యక్షులు పరుచూరి సీపీఐ నాయకులు కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, మంచికంటి సాంబయ్య, కట్టవరపు విజయరావు, బాబూరావు, ముక్కమాల రజినికుమారి వెంగళ్ల శివయ్య, వెంగళ్ల రంగారావు, సిహెచ్ వెంకటేశ్వరవు, నూతక్కి మోహనరావు, తదితరులు పాల్గొనారు.

## వారాహి సభ ఏర్పాట్లు పరిశీలన

**విశాలాంధ్ర-పెడన:** పెడన పట్టణం తోట మూల బైపాస్ రోడ్ లో 4వ తేదీ బుధవారం సాయంత్రం మూడు గంటలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభ ఏర్పాట్లు ను జనసేన శ్రేణులు పరిశీలించి జన సమీకరణ పై చర్చించారు. ఈ సందర్భంగా పెడన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు యడ్లపల్లి రామ్ సుధీర్ పాత్రికేయులతో మాట్లాడుతూ వారాహి సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు జన సైనికులకు, వీర మహిళలకు ఆయన పిలుపునిచ్చారు. మా అధినేత రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. స్థానిక మంత్రి జోగి.రమేష్ పెడన నియోజకవర్గం ఏ మాత్రం అభివృద్ధికి నోచకోలేదని అన్ని రంగాలను నాశనం చేశారని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమం లో విజయవాడ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పోతిన మహేష్, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, పెడన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు యడ్లపల్లి. రామ్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు

## వీరులపాడులో 'సేవ్ జర్నలిజం'

**విశాలాంధ్ర-వీరులపాడు:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను చైతన్యపరి చేందుకు మీడియా రంగం ప్రధాన భూమిక పోషిస్తుందని, అటువంటి మీడియా రంగం మనుగడ ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీవీ ఎస్ వరప్రసాద్ అన్నారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో 'వీరుల పాడు మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్' ఆధ్వర్యంలో గాంధీ జయంతి రోజున."సేవ్ జర్నలిజం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రెస్ క్లబ్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు సేవ్ జర్నలిజం అంటూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల తో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వరప్రసాద్ మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా రంగం ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో తన ఉనికినే కోల్పోయే పరిస్థితికి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు ప్రధాన గుర్తింపు కార్డు అయిన అక్రిడేషన్లు మంజూరులో కూడా ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇప్పటివరకు కూడా 12,000 మందికి పైగా విలేకరులకు అక్రిడేషన్లు మంజూరు కాలేదని అన్నారు. మహాత్మా గాంధీ విగ్రహానికి,స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అంకమ్మరావుకు తమ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అమరా ఉదయభాస్కర్, కోశాధికారి పమిడిమర్రి జగన్, గురజాల శ్రీనివాసరావు, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, షేక్ జూనియర్ గౌస్, తాళ్ళ శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, మంద స్వామి, అంకెం బాలకృష్ణ, పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభంజనాన్ని అడ్డుకోలేరు

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అన్యాయమని, తెలుగుదేశం పార్టీ కి ప్రజలు పలుకుతున్న మద్దతు ఎవ్వరూ అడ్డు కోలేరని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా అన్నారు.సోమవారం హనుమంతపురం లో గాంధీజీ జయంతి సాక్షి గా తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాడిశెట్టి నరేష్, రాజులపాటి శ్రీనివాస రావు జక్కా శ్రీనివాస రావు పరుచూరి వెంకటేశ్వరరావు యం.వి.సుబ్బయ్య ఎ.గోపాలకృష్ణ డి.శంకర రావు నాదేళ్ళ సుబ్రహ్మణ్యం మీర్జా మాజీద్ రజా, మీర్జా అలి మైనేని నరేంద్ర పలువురు జనసేన నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఎర్నేని నాగేంద్ర కుటుంబానికి పరామర్శ

**విశాలాంధ్ర-గన్నవరం :** రైతు నాయకులు ఎర్నేని నాగేంద్ర సోమవారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరవు, రిటైర్డ్ ఇంజినీర్ కంభంపాటి పాపారావు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. వారి కుటంబానికి సంతాపం తెలిపారు.

## జాతిపితకు సినీ స్వర నీరాజనాలు



**విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ :** ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి జాతిపితకు నీరాజనాలర్పిస్తూ సాగింది. మాధవి, వి కామేశ్వరి, షబన, దుర్గా నాగమణి, శ్రావణి, కోట వెంకటేశ్వరరెడ్డి, మద్దెల శాంప్రసాద్, డేవిడ్ రాజు, మస్తాన్ వలి, వెంకట్, డేనియల్, అబ్రహం లు గాంధీ పుట్టిన దేశం రఘు రాముడు ఏలిన రాజ్యం, సారే జహాసే అచ్చా హిందుసితా హమారా, జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీగరీయసి, భారత మాతకు జేజేలు వంటి ఇత్యాది పాటలను జనరంజకంగా పాడి వినిపించారు. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షించగా నిర్వహణ కోట వెంకటేశ్వర రెడ్డి చేశారు. గోళ్ళ నారాయణరావు, డాక్టర్ చెట్లపల్లి మారుతి ప్రసన్న, శింగంశెట్టి చంద్రశేఖర్, జ్ఞాన కిషోర్ తదితరులు అతిథులుగా హాజరై మహాత్మా గాంధీ సిద్ధాంతాలు సర్వకాలీనం, సార్వజనీనమన్నారు.

# జగన్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ఇవ్వాలి

**- ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలను, ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులను, హౌస్ అరెస్టులను ఖండిస్తూ... మహాత్మగాంధీ విగ్రహానికి విన్నపం**

**- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు**

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జగన్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం, జగన్ ప్రభుత్వానికి, అధికారులకు మంచి బుద్ధి ఇవ్వాలని విజ్ఞాపన పత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వచ్చి నాలుగున్నరేళ్లు అయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 7 దశాబ్దాలు అయిందని, ఆ కాలంలో సాధించుకున్న హక్కులను కూడా ఈప్రభుత్వంలో కాలరాస్తున్నారని చెప్పారు. 'ఆర్టికల్ 19' బావ వ్యక్తీకరణ హక్కులను కల్పించిందని, కానీ జగన్ ప్రభుత్వంలో మాట్లాడే హక్కులను కోల్పోతున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులను గృహ నిర్బంధం, ముందస్తు అరెస్టులు, ధర్నాలకు అనుమతులు ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, హిట్లర్ నియంత పాలనను అంతం చేసి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. సందర్భంగా గాంధీ విగ్రహానికి జ్ఞాపకాపత్రం అందజేశారు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, తాడి పైడియ్య, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, తూనం వీరయ్య, డి. సీతారావమ్మ, దోనేపూడి సూరిబాబు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు, ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్కే నజీర్, ముఠా కార్మిక సంఘం నాయకులు వియ్యపు నాగేశ్వరరావు, శ్రీరామచంద్రమూర్తి, డివిజన్ పార్టీ కార్యదర్శులు బోరా రామకృష్ణ, పైడికత్తుల రాము,మురుగేషన్ రాము,మూలి శివన్నారాయణ, కొండేటి శ్రీనివాసరావు, తిప్పబత్తుల వెంకటేశ్వరరావు,రాయన గురనాదం,మహిళా సమాఖ్య నాయకులు దుర్గాసి రమణమ్మ, అండిమాని నాగమణి, చింతాడ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలకు అనుగుణంగా.. : సామినేని

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : రాష్ట్రంలో మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగుతుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణం, మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతుల సందర్భంగా వారి విగ్రహాలకు సామినేని ఉదయభాను పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ భారతనేతగా గాంధీ భారత దేశ రెండవ ప్రధానమంత్రిగా లాల్‌బహదూర్ శాస్త్రి చరిత్రకు చెప్పలేనంత గౌరవాన్ని తెచ్చిపెట్టిన ఆధునిక నాయకులు అని అన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస ఎంతో ఉన్నతమైనయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, రాష్ట్ర పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, తదతరులు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర**
**ఎన్టీఆర్ జిల్లా**

## నాలుగేళ్లలో పెరిగిన అత్యాచారాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గత నాలుగేళ్లలో రాష్ట్రంలో అత్యాచారాలు పెరిగాయని ఏపీ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. విజయవాడ వన్‌టౌన్‌లోని లెనిన్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు) 38వ డివిజన్ శాఖ ప్రథమ మహాసభ ఏ.నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం నిషేధం అమలు చేస్తామని సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక ధరలతో పాటు అమ్మకాలనూ పెంచారని ఆరోపించారు. దీంతో చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, జీవితాలు ఛిద్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా మద్యం దుకాణాలే కనిపిస్తున్నాయని, దీంతో యువత పక్కదారి పట్టి, అఘాయిత్యాలకు పాల్పడుతోందన్నారు. ఈ మత్తులో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. అనంతరం ఈ మహాభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిప్పాడ పార్వతీ, ఉపాధ్యక్షులు నాంచారమ్మ, కార్యదర్శి అండిమాని నాగమణి, సహా కార్యదర్శి సంపర గీతా ప్రశాంతి, కోశాధికారి కట్ట మంచి యామిని, కమిటీ సభ్యులు పెర్ల లక్ష్మి, డీ.దుర్గ, వీ.నాగమణి, బుజీ, నూకాలమ్మ, డీ.లక్ష్మీలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, డివిజన్ కార్యదర్శి కంచర్ల నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

### తిరుపతమ్మ ఆలయంలో గాంధీ జయంతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ ఆలయంలో సోమవారం పూజ్య బాపూజీ గాంధీ జయంతి సందర్భంగా అమ్మవారి దేవస్థానంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆదిమూలం నరసింహారావు ఏ ఈ ఓతిరుమ లే శ్వర రావు. దుర్గా శివ సాయి సేవా సమితి అధ్యక్షులు ఉమామహేశ్వరరావు ఆలయ అర్చకులు వేద పండితులు పురోహితులు ఆలయ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

### పెద్దాపురంలో "సత్యమేవ జయతే"

విశాలాంధ్ర-వీరులపాడు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను ఖండిస్తూ 'గాంధీ జయంతి' సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 'సత్యమేవ జయతే' ఒక్కరోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో దాములూరు మధు ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాములూరి మధుసూదన్ రావు, బలుసుపాటి బాబురావు,పసుపులేటి పుల్లారావు,నరెడ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### సత్యశోధన, అహింసా సిద్ధాంతమే గాంధీ మార్గం

విశాలాంధ్ర-విజయవాడ : రాముడు కంటే రామ బాణం మాదిరిగా గాంధీజీ కంటే గాంధీ మార్గం గొప్పదని అభ్యుదయ సినీ నటులు, మాటల రచయిత వైఎస్ కృష్ణేశ్వరరావు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భంగా ఎంబీ విజ్ఞాన కేంద్రంలో సోమవార సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన 77 ఏళ్ల స్వాతంత్ర్యంలో గాంధీజీ కన్న కలలు నెరవేరాయా... అంశంపై ప్రసంగించారు.పాఠశాల చిన్నారులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం కృష్ణేశ్వరరావు మాట్లాడుతూ ఎవరైతే మీకు అడ్డుగా ఉన్నారని హత్య చేశారో అయన ఫోటోలు పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని ఆర్ ఎస్ ఎస్ హిందుత్వ శక్తుల్ని ఎండగట్టారు. గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యం నేడు లేదన్నారు. ఆధునిక యంత్రాల వల్ల చేతి వృత్తులు, కుటీర పరిశ్రమలు అంతరించి పోతున్నాయని, వ్యవసాయ రంగం సంక్షోభం, ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఉందని, విదేశీ విష సంస్కృతి విలయ తాండవం చేస్తుందని అవేదన చేశారు. చరిత్ర విశ్లేషకులు మొవ్వా శ్రీనివాసరెడ్డి, సర్వోదయ ట్రస్ట్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన వారిలో చరిత్రలో గాంధీ, నెహ్రూ, అంబేత్కర్ లు పాటుపడ్డారని, వారితో పాటు కమ్యూనిస్టుల త్యాగాలు మరువలేనిదని గుర్తు చేశారు. నేడు ఆర్థిక వ్యవస్థ కుంటు పడిందని గ్రామీణ జీవన విధానం నేటికీ ఆదర్శంగా ఉందని అన్నారు. ఎంబీ విజ్ఞాన కేంద్రం, సర్వోదయ ట్రస్ట్, గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, మానవత స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా జరిగిన సదస్సులో ఎస్ పి రామరాజు అధ్యక్షత వహించగా వేమూరు బాబురావు, గాంధీ వేషదారి నాగరాజన్,టి క్రాంతికిరణ్ ,గుమ్మా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


**డాక్యుమెంట్లు పోయినవి**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం జగ్గయ్య పేట పట్టణ కాపురస్తుడనైన గుండా శ్రీధర్, తండ్రి సాంబశివరావు అనే నాకు చెందిన రెండు ఏటీఎం కార్డులు, సర్వే నెం.28 మరియు సర్వే 389లు గల స్థలములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు బైక్ కవర్‌లో పెట్టుకుని చిల్లకల్లు గ్రామమునకు వెళ్లుచుండగా ఎక్కడో జారిపడిపోయినవి. ఎంత వెతికననూ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్‌లో అందజేయగలరు.

ఇట్లు
గుండా శ్రీధర్, తండ్రి సాంబశివరావు
పాత కూరగాయల మార్కెట్ వీధి,
జగ్గయ్యపేట- 521 175
సెల్ నెం. 6301078099


## మునేటిలో వ్యక్తి గల్లంతు

విశాలాంధ్ర-కంచికచర్ల/గంపలగూడెం: మండలంలోని కీసర గ్రామంలో మునేటి వద్ద స్నానానికి దిగిన వ్యక్తి నీటిలో మునిగి గల్లంతైన క్రమంలో జాలర్ల సహాయంతో వెతుకులాట ప్రారంభించగా ఊబిలో ఇరుక్కొని మృతి. చెందినట్లుగా స్థానిక పోలీసుల తెలిపారు.మృతుడు గంపలగూడెం కి చెందిన వీఆర్వో షేక్ ఇమ్రాన్. గా గుర్తించారు ఇతను ఆదివారం ఒక శుభకార్యానికి పెండ్యాల గ్రామం వచ్చారు. ఈరోజు సరదాగా వారి కుటుంబ సభ్యుల తో మునిటికి స్థానానికి వెళ్ళగా నేటి ప్రవాహంలో కొట్టుకు పోయి ఊబిలో కూరుకు పోయాడని తెలియజేశారు.

### బైక్‌ను ఢీకొన్న లారీ

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : మండలంలోని జూపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో బైకుపై ప్రయాణిస్తున్న వ్యక్తి రెండు కాళ్లు విరిగిపోయాయి. కంచికచర్లకు చెందిన ఉప్పులూరి శేషగిరిరావు విజయవాడ నుండి కంచికచర్ల వెళుతుండగా జూపూడి వద్దకు రాగానే రోడ్డు పక్కనే వెళ్తున్న గేదె కొమ్ము విసరడంతో ఒక్కసారిగా పక్కకు వెళ్లిన అతను పక్కనే వస్తున్న కె ఏ 25 బి 6829 నెంబర్ గల లారీ వెనుక టైర్ల కిందపడి రెండు కాళ్లు కోల్పోయిన సంఘటన జరిగింది. అతనిని వెంటనే చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలించగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిన్నారిపై అత్యాచారం!

**నిందితుడు పరార్-దిశ చట్టం కింద కేసు నమోదు.**
**చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు**

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఆరు సంవత్సరాల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన ఘటన మండలంలోని కొటికలపూడి గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొటికలపూడి గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ కు కంచికచర్ల మండలం జగన్నాథపురానికి చెందిన బైసు వీర్ల వెంకయ్య తో వివాహం కాగా ఏడాదిన్నర క్రితం తన భర్త మరణించడంతో కొటికలపూడి గ్రామానికి వచ్చి తన తండ్రి ఇంటిలో ఉంటూ కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో తాను పనికి వెళ్లిన తర్వాత అదే గ్రామానికి చెందిన బోళ్ల కోటేశ్వరరావు అలియాస్ పెద్దోడు, 50 సంవత్సరాలు తన కుమార్తెపై అత్యాచారం చేశారని ఫిర్యాదు చేసింది. ఇతను స్థానిక వైన్ దుకాణంలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా సెలవు దినం కావడంతో ఇంటిలో ఒంటరిగా ఉన్న చిన్నారిపై అత్యాచారానికి పాల్పడడంతో పాప పెద్దగా కేకలు పెట్టడం పక్కనే ఉన్న తన చిన్న అమ్మమ్మ మరియు పరిసర ప్రాంత ప్రజలు రావడంతో నిందితుడు పరారయ్యాడు. బాధిత తల్లిదండ్రులు పోలీసులు ఫిర్యాదు చేయడంతో చిన్నారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు దిశా చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

### జగ్గయ్యపేటలో సేవ్ జర్నలిజం డే

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ఏపీయూడబ్ల్యూజే పిలుపుమేరకు జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టి ఎల్ ఎన్ ఆచార్యులు( మూర్తి ) ఆధ్వర్యంలో జగ్గయ్య పేటలోని మహాత్ముని విగ్రహానికి నూలు దండలను సమర్పించి నివాళులు అర్పించిన పాత్రికేయ మిత్రులు పాత్రికేయుల సమస్యలను పై మహాత్మునికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు ముత్యాల సైదేశ్వర రావు, కట్ట గురవయ్య, బి.రవి కిరణ్, శ్రీనివాసరావు, ఎం.డి.విజయపాల్, సోమోజు శ్రీనివాసరావు, ఎం సుబ్బారావు,అల్లి సత్యనారాయణ, అల్లి లక్ష్మీ కిషోర్, కె. ఆనంద్, రంగారావు,దండ రామకృష్ణ,ఏ శేషగిరిరావు,చేని రాంబాబు,పాపిగంటి ఆశీర్వాదం తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్ !

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సీఎం జగన్ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సోమవారం నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ఖండిస్తూ మేము సైతం బాబు కోసం పశ్చిమ నియోజకవర్గంలోని ఎం.ఎస్.బేగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పై కక్ష సాధించేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ధ్వజమెత్తారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి రావడమే లక్ష్యంగా జగన్ హామీలు కుమ్మరించారు. అందులో మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రత్యేక హోదా సాధించడం వంటివి ముఖ్య అంశాలన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, తాడి పైడయ్య,కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, ముఠా కార్మిక సంఘం నగర కార్యదర్శి వియ్యపు నాగేశ్వరరావు, నాయకులు పగిడికత్తుల రాము, మురుగేషన్ రాము, బోరా రామకృష్ణ, తిప్పా బత్తుల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, యువజన,మహిళ నాయకులు.

### టీడీపీ దీక్షలకు సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర-విజయవాడ: తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ఆదేశాలతో 6వ డివిజన్ బీఎస్ఎన్ఎల్ ఎదురుగా ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద నిరాహార దీక్షలో సీపీఐ 6వ డివిజన్ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. టీడీపీ డివిజన్ అధ్యక్షులు పడాల గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షలో నాయకులు రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్, వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మడి గురు ప్రసాద్, సీనియర్ నాయకులు నాగమోతు రాజా, అమీర్‌నేని కరుణకుమారి, షేక్ భాషా, పటాన్ మదార్బీ, సీపీఐ 6వ డివిజన్ ఇన్‌చార్జ్ అప్పురుబోతు రాము, సీపీఐ 6వ డివిజన్ కార్యదర్శి పి.కనకారావు, కాళ్ల శ్రీనివాసరావు, పాపి నాయుడు,బర్రె రాజా, టీడీపీ డివిజన్ నాయకులు సప్ప శ్రీనివాస్ మజ్జి రామినాయుడు మొకర గురునాదం పి.నాగు సీరా ప్రసాద్ వనము దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

### 7వ డివిజన్‌లో..

టీడీపీ నాయకులు మల్లిఖార్జున రావు ఆధ్వర్యంలో మొగల్రాజపురం 7వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీఐ 7వ డివిజన్ ఇన్‌చార్జ్ అప్పురుబోతు రాము, మహిళా సమాఖ్య నాయకులు బి.శాంత, ఏఐవైఎఫ్ నాయకులు కాళ్ల శ్రీనివాసరావు, బర్రె రాజా, గుద్దాటి సత్యనారాయణ, నామాల కన్నయ్య, డివిజన్ నాయకులు పి.రామకృష్ణ, టీడీపీ నాయకులు గుమ్మడి గురుప్రసాద్, ఎస్.రాజా, టీడీపీ 7వ డివిజన్ అధ్యక్షులు పటమట సతీష్‌చంద్ర, మాజీ కార్పొరేటర్ దోమకొండ జ్యోతి, దోమకొండ రవి, బాబు, శిరీషాగాంధీ, నాగేశ్వరరావు, జనసేన నాయకులు దోమకొండ మేరీ, దోమకొండ అశోక్, సాధిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### భువనేశ్వరి దీక్షకు మద్దతుగా కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ : చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా వారికి సంఘీభావంగా ఒకరోజు నిరాహార దీక్ష చేసిన భువనేశ్వరికి మద్దతుగా పంట కాలవ రోడ్డులో సిరి ఎంక్లేవ్ అపార్ట్మెంట్ వాసులు సోమవారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అవినీతి ఆరోపణలు లేని మాజీ సీఎం చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఈ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరి ఎంక్లేవ్ అపార్ట్మెంట్ అధ్యక్షులు కట్టా రాంప్రసాద, ఎస్‌వీ చౌదరి, పి.వెంకట్ మహంకాళి భూపాల్ రాజేంద్రప్రసాద్ ఆర్ రేవతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై జగన్ సర్కార్ తప్పుడు కేసులు, అక్రమ అరెస్టు కు వ్యతిరేకంగా బిగాంధీ జయంతి సందర్భంగా చంద్రబాబు నాయుడు రాజమంద్రి సెంట్రల్ జైల్లో సత్య మేవ జయతే దీక్షబి చేస్తున్న సందర్భంగా ఆయనకు సంఘీభావంగా సోమవారం పెనుగంచిప్రోలు మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. సీతారామయ్య ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు లోని పెద్ది వారి వీధిలో వున్న మహాత్మా గాంధి విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముందుగా గాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ మాజీ చైర్మన్ వాసిరెడ్డి. బేనార్జీ పూలమాలలు వేసి నివాళులు అర్పించిన్నారు. శిబిరం లో కూర్చున్న వారికి కండువలువేసి దీక్ష శిభి రాని ప్రారంభించారు.

### మహాత్ముని విగ్రహం వద్ద నిరసన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మహాత్ముని జయంతిని పురస్కరించుకుని రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధంగా సాగుతున్న పాలన ఖండించాలంటూ విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లిలో టీడీపీ శ్రేణులు గురువారం ఆందోళన చేశారు. దీనిలో భాగంగా గ్రామంలో ప్రదర్శనగా గాంధీబొమ్మ సెంటర్‌కు చేరుకుని ముందుగా నివాళులర్పించారు. అనంతరం ప్రతిపక్ష నేతలపై ఆధారాలు లేని ఆరోపణలు చేసి, జైళ్లలో పెడుతున్నారని, పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు పక్కదారి మళ్లించి, గ్రామస్వరాజ్యం నినాదాన్ని అణగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచి రాయల నాగరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు వేగిరాజా, కోరుకొండ కృష్ణయ్య, రాయల సురేష్, మంకెన మాధవరావు, ముప్పాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నాయుడుకు కోర్టులో న్యాయం జరగాలి

విశాలాంధ్ర-కంచికచర్ల : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ జనసేన,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో మహిళలు. దేశం జనసేన పార్టీ శ్రేణుల సంయుక్త ఆధ్వర్యంలో పరిటాల గ్రామ పురవీధులలో కొవ్వొత్తుల ర్యాలీ సోమవారం నిర్మించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో దుష్ట పాలన కొనసాగిస్తున్నారని ఏద్దవ చేశారు. చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి జగన్ రెడ్డి పైసాచిక ఆనందం పోతున్నారని కోగంటి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొవ్వొత్తుల ర్యాలీతో పాటు జనసేన దేశం నాయకులు ప్లే కార్డులతో సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలతో గ్రామ పురవీధులలో కలియతిరిగారు. జనసేన నాయకులు కొమ్మ నరేష్, పురమా ప్రసాద్, దేరంగుల రామకృష్ణ, వార్డు సభ్యులు ప్రమీల, రజిని, విజయలక్ష్మి మాగంటి గోపాలరావు పాల్గొన్నారు.


**డాక్యుమెంట్ పోయినవి**

నేను రావి రామారావు, S/o. కుటుంబ రావు, ఫ్లాట్ నెం. 203, JMD టవర్స్, భారతీనగర్, మెయిన్ రోడ్డు, విజయవాడ-8, NTR జిల్లా. నేను మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కబడిన 300 చ॥గ॥ల ఖాళీ నివేశనా స్థలం గాజుల వెంకటేశ్వర రావు, గాజుల సుబ్బారావు S/o. గాజుల నారాయణ గారి వద్ద నుండి కొనుగోలు చేసిన నివేశన స్థలంనకు చెందిన లింక్ డాక్యుమెంట్ నెం. 78/2001, నేను ది. 23-09-2023న డాక్యుమెంట్ జిరాక్స్ తీయించు నిమిత్తం ఇంటి నుండి పటమట సెంటర్‌కు వెళ్ళుచుండగా దారి మధ్యలో ఎక్కడో జారి పడిపోయినవి. ఎంత వెదికినను దొరికి యుండలేదు. ఎవరికైనను దొరికినచో ఈ కింద ఇవ్వబడిన ఫోన్ నెం.కు తెలియ చేయగలరు.

✆ 90000 43743


## ప్రపంచ శాంతికి గాంధేయ మార్గం శిరోధార్యం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రపంచ శాంతికి గాంధేయ మార్గం శిరోధార్యమని మహాత్ముడు ప్రవచించిన అహింసాయుత ఆచరణాత్మక పద్ధతులను ఈ తరం అందిపుచ్చుకోవాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ వేములు హజరత్తయ్య గుప్తా అన్నారు. నగరంలోని వాసవి భవన్ లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పక్షాన ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి గాంధీజీ విగ్రహానికి పూల దండలు వేసి అంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ హింసకు తావు లేకుండా వ్యవస్థలన్నీ సమ సమాజ స్థాపన, సర్వ మానవ సౌభ్రాతృత్వం తో మెలగటమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ రామచంద్రరావు, గవర్నర్ గణేష్ బాబు, ప్రభాకరరావు తదితరులు పాల్గొనగా పలు వాసవి క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు, జోన్ చైర్ పర్సన్ లు, తదితర నాయకులు పాల్గొని మహాత్మా గాంధీ కి నివాళులర్పించారు.

### జాతిపిత మహాత్మా గాంధీ, శాస్త్రి ,చిత్రపటాలకు పూలమాలలు

విశాలాంధ్ర- కంచికచర్ల: మహాత్మా గాంధీ 154వ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు సోమవారం కంచికచర్ల మండల కేంద్రంలో ఎంపీపీ బషీర్, ఎంపీడిఓ బాల శంకర్ లు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ త్యాగ నిరతనీ తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని సమాజంలో తమ తమ కుటుంబ సభ్యులతోనూ తోడునీడగా జీవనాన్ని సాగించాలన్నారు పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై సుబ్రమణ్యం, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శంకర్రావు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల సునీత మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పరిసరాల పరి శుభ్రత మనందరి భాద్యతని అందుకు ప్రజలు సహకరించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగర పాలక సంస్థ అధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ పార్క్‌లో నిర్వహించిన స్వచ్ఛత హే సేవ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణువర్ధన్, జిల్లా కల్లెకర్ ఢిల్లీరావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పలువురు ప్రజాప్రనిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కల్లెకర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ బందరు కలువ వెంబడి ఉన్న ఈ పార్క్ ఏంతో ఆకర్షనియంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటు లో తీసుకువచ్చిన వీఎంసీ యంత్రాంగాన్ని అభినందిస్తూ, ఎన్నో లక్షలు ఖర్చుతో సుందరంగా తీర్చిదిద్దిన ఈ పార్క్ ఎల్లవేళలా ఇదేలా ఉండేలా నిర్వహణ భాద్యతను చేపట్టాలని, సందర్శకులు కూడా పార్క్‌లొ ఏర్పటు చేసిన పరికరాలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని కృష్ణానది పరివాహక ప్రాంతం, గాంధీహిల్, కెనాల్ బండ్స్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహనా కల్పిస్తూ కార్యక్రమాలు చేపట్టటంతో పాటు ఒక గంట శ్రమదానంతో బస్‌స్టేషన్ ప్రాంతంలో పరిసరాలను శుభ్రం చేసినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో ప్రతి రోజు సిబ్బంది కాలువల్లో చెత్త తొలగించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, నగర డిప్యూటీ మేయర్లు బెలం దుర్గ, శ్రీశైలజారెడ్డి, కార్పొరేటర్లు పుణ్యశీల, కొండారెడ్డి, నరసకుమారి, వీఎంసీ చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరావు, అధనపు కమిషనర్ శకుంతల, కేవీ.సత్యవతి, డిప్యూటీ కమిషనర్ వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత : జడ్జి శైలజ

విశాలాంధ్ర-మైలవరం: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భంగా మైలవరం కోర్టు పరిధిలో సోమవారం ఉదయం స్వచ్ఛభారత్ నిర్వహించిన మైలవరం జూనియర్ సివిల్ జడ్జి మద్దిబోయిన శైలజ, తౌలుత కోర్టు సిబ్బంది తో కలిసి జడ్జి శైలజ కోర్టు ఆవరణ, కోర్టు లోపల పరిసరాల , పరిశుభ్రత - పర్యావరణ ,పరిరక్షణ మన అందరి బాధ్యత అని స్వచ్ఛభారత్ నిర్వహించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పిస్తూ 154వ జయంతి స్వతంత్ర ఉద్యమంలో గాంధీ అహింస, వారి పోరాటాలను తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓర్సు శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధవరపు వెంకటరావు వేసి ఘనమైన నివాళులు అర్పించా అదే సందర్భంగా లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు.

### మహాత్మునికి ఘన నివాళులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో మహాత్ముని జన్మదినం సందర్భంగా గురువారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పగుట్ల శాంతభూషణం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీసీ నాయకుడు ఎల్‌వి.వెంకట్రావు, నాయకులు గుడ్డల రాంబాబు, గోళ్ల గురునాథరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పెండెం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


**Dhanekula Institute**
**OF ENGINEERING AND TECHNOLOGY**
(Approved by AICTE, Permanently Affiliated to JNTU, Kakinada)
NBA (ME, ECE, CSE & EEE) Accredited & An ISO 9001-2015 Certified
Ganguru, Vijayawada-521139. (A.P.) Ph.No. 8333924842/43, 9491017088.
website : www.diet.ac.in, EAMCET Code: DHAN

**Spot Admissions**

Vacant seats in First year B.Tech in CIV, EEE, MEC, ECE,CSE, CSM, EII and IT arising out of not-reporting candidates have to be filled up by the college as per guidelines of APSCHE.

Interested candidates are informed to report in the office by 9.00 AM on 04.10.2023 along with necessary original certificates (10th Marks & Inter Memos, TC, 6th to Inter Study certificates, EAPCET Rank Card & Hall ticket).

Date : 30-09-2023 Sd/. Principal

# గాంధీజీ శాంతియుత పోరాటాన్ని స్మరించుకోవాలి

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ :** స్వాతంత్ర్యం కోసం గాంధీజీ నిర్వహించిన అహింస పద్ధతిలో నిర్వహించిన శాంతియుతం పోరాటాన్ని నిత్యం స్మరించుకోవాలని ఎమ్మెల్యే వీ.శ్రీనివాసరావు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని సందర్భంగా నగర పాలక సంస్థ అధ్వర్యంలో వన్‌టౌన్ బీఆర్‌పీ రోడ్‌లోని గాంధీ పార్క్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీ.శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ముందుకు నడవాలన్నారు. అహింస పద్ధతిలో శాంతియుతంగా దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీజీ ఆశయాలు, దేశానికి చేసిన సేవలను భావితరాలు తెలుసుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గుర్తింపు పొందిన వ్యక్తి గాంధీజీ అని, ఆయన మన దేశంలో పుట్టటం మనందరికి గర్వకారణమన్నారు. అహింస అనే సూత్రంతో శాంతియుతంగా పోరాటం చేసిన అయన పుస్తకాలను నేటి యువత అధ్యయనం చేయటంతో పాటు గాంధీజి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ స్వాతంత్రం కావాలా పరిశుభ్రత కావాలా అని ఆనాడు గాంధీజీని అడిగిన సందర్భంలో పరిశుభ్రతకే అయన మొగ్గు చూపారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో మన స్వచ్ఛ్ భారత్, స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రతి ఏడాది అక్టోబర్ 2న అనేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ అయన ఆలోచనలకు అనుగుణంగా మనందరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎం.చటర్జీ, పుణ్యశీల, వీఎంసీ అధనపు కమిషనర్ శకుంతల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.రత్నావళి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రెజ్లింగ్ స్కూల్ గేమ్స్ పోటీలకు ఏపీ జట్లు

**విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్:** ఈ నెల 3 నుంచి 8 వరకు మధ్య ప్రదేశ్ రాష్ట్రం విదిషా జిల్లాలోని శంషాబాద్ లో జరిగే 67 వ జాతీయ స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు ఆదివారం పయనమైంది .48 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర బాల బాలికల జట్టు కు రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు జాతీయ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర రెజెలర్లకు ఆయన ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.మంచి ప్రతిభ కనబరచి రాష్ట్రానికి పతకాలు తేవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో చేస్తుందని ,క్రీడల అభివృద్ధికి అవసరమైన వనరులు చేకూర్చుతుంది అని మంచి ఫలితాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల క్రీడలకు జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు సమగ్ర శిక్ష నుంచి క్రీడా దుస్తులు,ప్రయాణపు ఖర్చులు,డి. ఏ. లు అందజేస్తామని ,అదేవిధంగా అంతర జిల్లాల పోటీలకు కూడా సహాయ సహకారాలు అందజేస్తున్నామని చక్కడి క్రీడా నైపుణ్యం కనబరచి రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు.రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.భాను మూర్తి రాజు రాష్ట్ర జట్టుకు కిట్ లను విజయవాడ రైల్వే స్టేషన్లో అందజేశారు. పతకాలు సాధిస్తే నగదు బహుమతులు అందజేస్తా మని రాష్ట్ర జట్టు కోచ్ లు నూక రాజు,విజయ్ వర్మ,శ్రీలత,సుమలత,ఉదయ్ కుమార్,చంద్రశేఖర్ ,కిరణ్మయి లకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సహాయ కార్యదర్శి లు కె వి రాధా కృష్ణ, ఏ.పి.రాజు లు పాల్గొన్నారు.

## స్వావలంభన దిశగా డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమ అడుగులు

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట :** పరిశ్రమ రంగంలో కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చి స్వావలంభనను సాధించాలని జాతిపిత మహాత్మగాంధీ కలల కనుగుణంగా డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమల అడుగులు వేస్తోందని హెర్బాలైఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ ఖన్నా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమల బలోపేతంలో హెర్బాలైఫ్ ప్రాముఖ్యతను వివరిస్తూ స్వావలంభన సాధించే దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నానికి హెర్బాలైఫ్ కట్టుబడి ఉంటుందని వ్యాపారస్తుల సాధికారతకు కృషి చేస్తుందన్నారు. కనీస పెట్టుబడితోనే ఎవరైనా హెర్బాలైఫ్ పంపిణీదారుడుగా మారొచ్చు లేదా సొంత వ్యాపారాన్ని కూడా స్థాపించుకోవచ్చుధనని తెలిపారు. ప్రతీ పంపిణీదారుడికి హెర్బాలైఫ్ పారదర్శక రక్షణను కల్పిస్తుందనీ వివరించారు.

## 3 నుంచి ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సూత్రా

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట :** ఈనెల 3 4 తేదీలలో నగరంలోని శేష సాయి కళ్యాణ వేదికలో సూత్రా ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.భారతదేశం నలుములాలు నుండి అద్భుతమైన గొప్ప డిజైనర్స్ ను ఈ పండుగ సీజన్ కొరకు ప్రధానంగా దసరా కొరకు సూత్రా విజయవాడ నగరానికి తీసుకొస్తున్నామని తెలిపారు. సూత్రా ఎగ్జిబిషన్ వారు 2011 నుంచి ఇప్పటి వరకు 1000 పైగా ఎగ్జిబిషన్స్ ను భారతదేశంలోని వివిధ నగరాల్లో నిర్వహించినట్లు తెలియజేశారు. సూత్రా ఎగ్జిబిషన్ నందు వేలాది రకాల దుస్తులు, సౌందర్య సాధనాలు, సౌందర్య ఉత్పత్తులు, గృహ అలంకరణ సామగ్రి, గిఫ్ట్ ఉపకరణాలు మొదలనవి ప్రదర్శిస్తారన్నారు. రాబోయే పండుగ సీజన్ కొరకు ప్రత్యేకమైన సేకరణ చేయాలి అనుకునేవారు సూత్రా ఎగ్జిబిషన్ తప్పక సందర్శించాలని నిర్వాహకులు అంటున్నారు. ఈ ఎగ్జిబిషన్లో దేశం నలుములలు నుండి ఏరి కోరి ఎంపిక చేయబడిన విభిన్న రకాల డిజైనర్స్ తాజా వస్త్రాలు ఈ ప్రదర్శనలో అందుబాటు ఉంచుతున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ముంబాయి, ఢిల్లీ, కోల్ కతా, నాగపూర్, రాయపూర్, బనారస్, ఉజ్జయిని, భోపాల్, గోవా, బెంగుళూరు మొదలైన నగరాల నుండి సేకరించిన లైఫ్ స్టయిల్ బ్రాండ్లు ఈ ప్రదర్శనలో అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఎంతోమంది గొప్ప డిజైనర్స్ ఈ ఎగ్జిబిషన్ నందు పాల్గొంటున్నారన్నారు. అన్ని వర్గాల వారికి అన్ని రకాల దుస్తులు ఆధునిక ఫ్యాషన్ ప్రపంచానికి దీటుగా నిలిచే ఎన్నో సొగసైన తాజా వస్త్ర సముదాయం అంతా ఒకేచోట మీకు అందుబాటులో ఉంచుతున్నామని తప్పక సందర్శించి షాపింగ్ అనుభూతిని ప్రతి ఒక్కరు పొందాలని ఎగ్జిబిషన్ నిర్వాహకులు కోరుచున్నారు.

## గాంధీజీకి నివాళులు

**విశాలాంధ్ర-విజయవాడ :** వాంబే కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా 60వ డివిజన్ వాంబే కాలనీ గాంధీ సెంటర్ నందు ప్రతిరోజు మనలో ఉంటూ కరోనా టైంలో మనందరికీ సేవలు అందించిన పారిశుద్ధ కార్మికులచే గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కే రామరాజు, అభివృద్ధి కమిటీ కార్యదర్శి రైల్వే ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

**విశాలాంధ్ర-గంపలగూడెం :** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల .పిచ్చి రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, మరియు ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కే .నా గ గోపాలకృష్ణ, నేరెళ్ల. యుగంధర్, అన్నవరపు. క్రాంతి కుమార్ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు.

**విశాలాంధ్ర-నందిగామ:** మహాత్మా గాంధీ 154వ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు సోమవారం నందిగామ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్, వాసవి సిల్వర్ స్టార్ క్లబ్బు , లైన్స్ క్లబ్ మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల న్యాయ సేవ అధికార సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం బాపూజీ చిత్రపటానికి సీనియర్ సివిల్ జడ్జ్ వి, లక్ష్మీరాజ్యం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ఖైదీలకు మహాత్మా గాంధీ త్యాగ నిరతనీ తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని సమాజంలో తమ తమకుటుంబ సభ్యులతోనూ తోడునీడగా జీవనాన్ని సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కే మల్లేశ్వరరావు జి వెంకటరత్నం బి భాస్కరరావు ప్రసాదు బొందలపాటిరామకృష్ణ సిహెచ్ శ్రీనివాసరావు ఆజాద్ శివాని జైలర్ సీతారామారావు మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతిపిత గాంధీజీని నేటి యువత స్మరించుకోవాలి

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** జాతిపిత గాంధీజీ జయంతిని పురస్కరించుకుని నేటి యువత ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అవసరం ఎంతైనా ఉందని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం కొత్తపేట పుష్కర్‌ఘాట్ వద్ద గల జాతిపిత మహాత్మాగాంధీ కస్తూరిభా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. 1929 ఏప్రిల్ 14 న మహాత్మాగాంధీ కస్తూరీభా గాంధీలు చల్లపల్లి మండలం పురిటిగడ్డ నుండి మోపిదేవి మండలం కప్తానుపాలెం , నాగాయతిప్పలో పర్యటించారని, నాగాయతిప్ప నుండి కొత్త పేట మధ్యన గల కృష్ణానదిని పడవ ద్వారా దాటి అవనిగడ్డ చేరుకున్నారన్నారు. గాంధీజీ వస్తున్నారని తెలిసి అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాలకు చెందిన వేలాదిమంది ప్రజలు గాంధీజీని చూడడానికి రావడంతో అంతమందిని చూచి గాంధీజీ పులకించిపోయారన్నారు. కోడూరు, నాగాయలంక మండలాల్లో గాంధీజీ పర్యటించి మచిలీపట్నం చేరుకున్నారని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్ముడు దివిసీమ గడ్డపై అడుగు మోపి 2 రోజుల పాటు పర్యటించడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీక్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, నాగాయలంక, కోడూరు మండలాల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, బండె శ్రీనివాసరావు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఘంటశాల కన్నయ్య, చెన్ను గాంధీ, యలవర్తి చిన్న, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, గుగ్గిలం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జుజ్జూరులో ఘనంగా గాంధీ జయంతి

**విశాలాంధ్ర-వీరులపాడు:** మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తుల్లో మహాత్మా గాంధీ ఒకరని ప్రపంచానికి ఆయన కొత్త ఆయుధాలను ఇచ్చి జాతిపిత అయ్యారని, గాంధీయిజం ప్రపంచానికి పాఠమైందని వీరులపాడు మండల ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. మహాత్మ గాంధీ 154వ జయంతి సందర్భంగా జుజ్జూరు గ్రామంలో గాంధీజీ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావతు కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, పిఎసిఎస్ అధ్యక్షుడు పూల రాంబాబు, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ లాజిస్టిక్స్ 4వ వార్షికోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-జగ్గయ్యపేట :** రాయల్ లాజిస్టిక్స్ లారీ ట్రాన్స్ పోర్ట్ సంస్థ 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్డు లో గల ఎ ఎస్ ఆర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాయల్ లాజిస్టిక్స్ ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు చుండూరు సుభాకర్ మరియు వల్లపునేని గోవిందరావు ల ఆధ్వర్యంలో ముందుగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రేయస్సు పరిధిలోని 50 మంది పిల్లలతో కలిసి కేకు కట్ చేయించి, డ్రై ఫ్రూట్స్ గిఫ్ట్ ప్యాక్ లు, భోజనాలను చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చౌడవరపు జగదీష్, ప్రముఖ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాస్, శశిధర్, గాదె సాయి, బజార్ సాయి, షేక్ నాగుల్ మీరా, వల్లపునేని వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రేయస్సు సంస్థ ప్రతినిధులు, ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.బి

## జనం కోసం జన్మించిన మహనీయుడు మహాత్మా గాంధీ

**విశాలాంధ్ర-జగ్గయ్యపేట :** పట్టణంలోని బంగారు కొట్ల సెంటర్ నందు గల మహాత్మా గాంధీ విగ్రహానికి స్థానిక తెదేపా నేతలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి,జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు తదితరులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జనం కోసం జన్మించిన మహాత్ముడు, దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యమే లక్ష్యంగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు.అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు, యావత్ ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాత, జాతిపిత మహాత్మ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, సూర్యదేవర రాంప్రసాద్, కన్నెబోయిన రామలక్ష్మి, కొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, మారేపల్లి శౌరి, మల్లెల కొండ, వేముల రామకృష్ణ, మెడక కోటేశ్వరరావు, దేవులపల్లి రామస్వామి, సయ్యద్ ఈసు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ దేవో భవ వృద్ధాశ్రమంలో అన్నదానం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మాతృ దేవో భవ వృద్ధాశ్రమం లోని వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ యం చెన్నారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యం వెంకట చెన్నారెడ్డి ఈ అన్నదాన కార్యక్రమం జరిపారు. వృద్ధాశ్రమంలో యం చెన్నారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు, డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్, కార్యదర్శి కొండా య గుంట రాము,పి,రాజారావు,ఎల్ బాబూ రావు,లంక కుమార స్వామి,మాతృ దేవో భవ వృద్ధాశ్రమం దుర్గా,భార్గవి,ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## క్లెయిమ్‌లను పరిష్కరించిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 97.90 శాతం సెటిల్ చేసి అత్యుత్తమ కస్టమర్ సర్వీస్‌ను అందజేస్తుందని చూపిస్తుంది. కస్టమర్‌లు, వారి కుటుంబాలకు చేసిన వాగ్దానాలను సంస్థ నెరవేరుస్తుందని ఈ సంఖ్యలు రుజువు చేస్తున్నాయి. కంపెనీ యొక్క 'క్లెయిమ్ ఫర్ ష్యూర్' కార్యక్రమం ద్వారా, అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన తర్వాత ఒక్క రోజులో అర్హత గల డెత్ క్లెయిమ్‌లు పరిష్కరించబడతాయని నిర్ధారిస్తుంది.

## భారీ గుంతలు పూడ్చాలంటూ వినూత్న నిరసన

**విశాలాంధ్ర-గుడివాడ :** స్థానిక న్యూ బైపాస్ రోడ్డులో ప్రమాద భరితంగా ఉన్న భారీ గుంతలను పూడ్చాలంటూ జనసేన నాయకుడు జనసేన నాయకుడు ఎం. రామకృష్ణ (ఆర్.కె.) వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఆర్.కె. వారియర్స్ సభ్యులకు కలిసి ప్ల కార్డులు చేతబూని రోడ్డు మధ్యలో ఉన్న భారీ గుంతల్లో కూర్చుని ఆర్.కె. రోడ్లకు తక్షణం మరమ్మతులు చేయాలంటూ నినాదాలు చేశారు. అత్యంత ప్రమాద భరితంగా బైపాస్ రోడ్డులో గుంతలు ఏర్పడటంతో, ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయపడుతున్న అధికారులు స్పందించకపోవడం దారుణమని ఆర్.కె. ఆవేదన వ్యక్తం చేశారు. తటాకాలను తలపించేలా ఏర్పడిన గుంతలు కారణంగా భారీ వాహనాల చాయిస్ లు విరిగిపోయి, వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి చర్యలు చేపట్టకుంటే కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని ఆర్.కె. హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఆర్.కె. వారియర్స్ సభ్యులు అయ్యప్ప, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ శాంతికి, సత్యానికి ప్రతీక

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** గాంధీజీని శాంతికి, సత్యానికి ప్రతీకగా చెప్పుకుంటారు కాబట్టే ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా అక్టోబర్ 2 న గాంధీజీ జయంతి రోజున అంతర్జాతీయ అహింస దినోత్సవంగా చెప్పుకుంటారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీక్షేత్రంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతదేశానికి స్వాతంత్ర్యం పొందడానికి అహింస మార్గమే ఏకైక మార్గం అని నమ్మి అహింస మార్గంగా ద్వారా శాంతియుతంగా స్వేచ్ఛను సాధించవచ్చని ప్రపంచానికి నిరూపించారన్నారు. శాంతికి, సత్యానికి ప్రతీకగా గాంధీజీ మన మధ్య ఎప్పటికి గుర్తుండిపోతారని అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన పలు పోటీలలోని విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గాంధీక్షేత్రం కమిటీ ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ, గుడిసేవ విష్ణుప్రసాద్, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ , విద్యార్థులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

### జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి జే. సునీత

**విశాలాంధ్ర-కంచికచర్ల:** మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా నేటి యువత గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జే.సునీత పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కంచికచర్ల మండలం కీసర, గండేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో పిడి సునీత పాల్గొని మహాత్మా గాంధి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడి సునీత మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న సమాజాన్ని నిర్మించడానికి ప్రతి కృషి చేయాలన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం పాలనను ప్రజలకు మరింత చేరువ చేసిందన్నారు. అహింస అనే ఆయుధంతో శాంతియుతంగా పోరాటం చేసిన పూజ్య బాపూజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అహింస పద్ధతిలో శాంతియుతంగా దేశానికి స్వాతంత్ర్య%శీ% తీసుకువచ్చిన గాంధీజీ ఆశయాలను, ఆయన మన దేశానికి చేసిన సేవలను భావితరాల వారు గుర్తించుకోవాలన్నారు. మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ అభివృద్ధి వైపు అడుగులు వేయాలని కోరారు. స్వాతంత్రం కావాలా పరిశుభ్రత కావాలా అని ఆనాడు గాంధీజీని అడిగిన సందర్భంలో పరిశుభ్రత వైపే అయన మొగ్గు చూపేరని, అదే స్ఫూర్తితో మన స్వచ్ఛ్ భారత్, స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రతి ఏడాది అక్టోబర్ 2వ తేదిన శానిటేషన్ కు సంబంధించి పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అయన ఆలోచనలకు అనుగుణంగా మనందరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పని కోరిన ప్రతిఒక్కరికి పని కల్పించి పేదల ను ఆర్ధికంగా ఆదుకోవడంతో పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందంచే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సునీత సూచించారు. కార్యక్రమములో జిల్లా నీటి యాజమాన్య సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నిషార్ వలి, ఎంపీపీ షేక్ మలక్ బషీర్, ఎంపిడిఓ కే. బాల శంకరరావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు పరిటాల రాము, సర్పంచులు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సాయి లక్ష్మి, మోహన్, స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

### పేదలకు అల్పాహారం అందజేత

**విశాలాంధ్ర-గుంటూరు :** ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలలో భాగంగా 3వ రోజు సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ గనిక ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో గుంటూరు అన్నదాన సత్రం వద్ద పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డు డైరెక్టర్ కొప్పుల విజయమాధవి, ఆర్ అండ్ బీ రాష్ట్ర డైరెక్టర్ పిల్లి మేరీ, అన్నదాన సత్రం డైరెక్టర్ దుర్గా దేవి, వార్డు మహిళా ప్రెసిడెంట్ జొన్నలగడ్డ రత్నకుమారి, శిరీష, కారసాని శివపార్వతి, వెంకాయమ్మ, వెంకట్, మారేట్ల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ పోరాటం నేటి తరానికి ఆదర్శం

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మ గాంధీ చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని, అటువంటి మహా నుభావుని పోరాట స్ఫూర్తితో రెల్లి కులస్థుల అభివృద్ధికి కలిసి కట్టుగా ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ యలమంచిలి సామ్రాజ్యం పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిన్నా టవర్ సెంటర్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను ఏవిధంగా పరిరక్షించుకోవాలని అనే వాటిపై ఆలోచన చేసిన మహోన్నతుడు గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం మహిళా నాయకులు పి.రాణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం...

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** మహా త్ముడి స్ఫూర్తితో బానిస సంకెళ్ళ మధ్యలో నలు గుతున్న ప్రజాస్వా మ్యాన్ని కాపాడు కుంటాం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జరిగిన అన్యాయాన్ని ప్రతి పౌరుడికి తెలియజేసి వైసీపీ నీచ రాజకీయాన్ని ఎండగడతాం అని పౌరుడి స్వేచ్ఛ స్వాతంత్రాలను హరిస్తున్న పోలీసులు కూడా తాము చేస్తున్నది ఎంతవరకు సబబో మనసాక్షిని అడగాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని సోమవారం జాతిపితకు నివాళులర్పించిన అనంతరం సాయికృష్ణ చేతులకు సంకెళ్లు వేసుకొని చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపు కేసులను ఖండిస్తూ "ప్రజాస్వామ్యమా నువ్వెక్కడ- రాజ్యాంగమా నీ విలువెక్కడ" పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. మహాత్మా గాంధీజీ స్ఫూర్తితో అహింసా మార్గంలో పోరాడుతూ పౌరసమాజాన్ని మేలుకొల్పుతామని అన్నారు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, పలివేటి కృష్ణ, లంకా మాధవి పాల్గున్నారు.

### ప్రజా నాట్యమండలి బృందం ఆట-పాట

**విశాలాంధ్ర, తెనాలి :** తెనాలి పి అండ్ టి సొసైటీ 60 వసంతాల సందర్భంగా సోమవారం తెలంగాణ ప్రజా నాట్యమండలి బృందం పల్లె నరసింహం సారధ్యంలో తమ ఆట పాటలతో ప్రేక్షకులను ఉత్తేజపరి చారు. ప్రజా నాట్యమండలి "ప్రతి గుండె ప్రతిధ్వని" అనే పాటతో నరసింహం బృందం బొల్లిముంత కృష్ణ సారధ్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులర్పిస్తూ బృందం పాటలు గానం చేశారు. గాయకులు కె.శ్రీనివాస్, కె.లక్ష్మీనారాయణ, కె.ఉప్పలయ్య, కె.రవి, జి.రమేష్, వి.లలిత, బి.వసంత, కె.శాంత, ప్రేమలతలు ఆట పాట ద్వారా ప్రేక్షకులను ఆనందింపజేశారు.